బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని/ మంథని రూరల్, జనవరి 11: మంథని మండలం గోపాల్‌పూర్ గ్రామంలో దాసరి లక్ష్మి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పూలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే, మంథని పట్టణంలోని పవర్‌హౌస్ కాలనీలో చింతపట్ల బుచ్చయ్య మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులున్నారు.

మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు

ముత్తారం, జనవరి 11: మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి 36వ వర్ధంతిని మండలంలోని ఓడేడులోని ఆయన విగ్రహం వద్ద ఆయన సోదరుడు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పోతిపెద్ది రమేశ్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, చందుపట్ల రమణకుమార్ రెడ్డి, పోతుపెద్ది రమణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచులు ఓడ్నాల రాజు, ఇల్లందుల అశోక్, నాంసాని సమ్మయ్య, స్వామి, రమేశ్, గ్రామస్తులున్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

పెద్దపల్లి: ముగ్గులను పరిశీలిస్తున్న పెద్దపల్లి ఏఎంసీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప

పెద్దపల్లి, జనవరి 11: అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. పెద్దపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప ముగ్గులు పరిశీలించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. ఇక్కడ మారుతి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, శరత్, నగేశ్, శశిధర్, ఆంజనేయులు, వెన్నంపల్లి లక్ష్మి, సుమలత, పోతునూరి అఖిలశ్రీ, అనూష, సహస్రశ్రీ, లక్ష్మి, స్వరూప స్వప్న, పుణ్యవతి, రేవతి, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెద్దపల్లి కమాన్: ట్రినిటీ స్కూల్‌లో హరిదాసుకు బియ్యం పోస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్: శ్రీఅరబిందో కాకతీయ పాఠశాలలో చిన్నారులను ఆశీర్వదిస్తున్న టీచర్లు

రామగిరి : కృష్ణవేణి పాఠశాలలో చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న టీచర్లు

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

పెద్దపల్లి కమాన్/ కాల్వశ్రీరాంపూర్/రామగిరి/ మంథని, జనవరి 11 : జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా సాగాయి. ఇందులో భాగంగా, పెద్దపల్లి ట్రినిటీ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొని చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పుట్టినిల్లు అన్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్నందున సంక్రాంతి జరుపుకుంటామని తెలిపారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులున్నారు. పట్టణంలోని శ్రీఅరబిందో కాకతీయ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగిపండ్లతో చిన్నారులను ఆశ్వీదించారు. ఇక్కడ హెచ్‌ఎం సుధాకర్, ఇన్‌చార్జి ఇమ్రానా సుల్తానా, అనిత ఉన్నారు. అలాగే సుభాష్‌నగర్‌లోని క్రిసెంట్ హైస్కూల్‌లో మహిళలకు ముగ్గులు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పొలంలో చిన్నారులు నాట్లు వేసి ఆకట్టుకున్నాయి. విజేతలకు కౌన్సిలర్ అమ్రేశ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జమీరొద్దీన్, విజయ్‌కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని క్రిసెంట్ పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ కరస్పాండెంట్ వహజతుల్లా ఆయాజ్, ప్రిన్సిపాల్ నసీర్, వైస్ ప్రిన్సిపాల్ జాఫర్, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఉన్నారు.

రామగిరి, జనవరి 11 : మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్‌ఫోర్ట్ హైస్కూల్‌లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో రంగురంగుల ముగ్గులు వేశారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-3 జీఎం సతీమణి గీతారాణి, మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటీసీ గంట పద్మ వెంకటరమణారెడ్డి, సేవా సెక్రటరీ మల్లీశ్వరి, జాయింట్ సెక్రటరీ ఉమాదేవి, అశ్విని, పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు అనిల్‌కుమార్, రంజిత్ రెడ్డి తదితరులున్నారు.

కమాన్‌పూర్, జనవరి 11 : మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులకు భోగి పండ్లను తల్లిదండ్రులతో పోయించారు. భోగి మంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇక్కడ కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, ఫౌజియా, చామంతి, రజిత తదితరులున్నారు. కంఫర్ట్ గ్రామర్ హైస్కూల్‌లో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాఠశాల హెడ్ సౌమ్య, వినయ్ ఉన్నారు.

మంథని, జనవరి11: పట్టణంలోని కాకతీయ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో భోగి మంటలు ఏర్పాటు చేశారు. పోషకులు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇక్కడ మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, వైస్ చైర్మన్ బానయ్య, కౌన్సిలర్ వీకే రవి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని రెడ్డి పాల్గొన్నారు.

మంథని: బహుమతులు అందజేస్తున్న మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, వైస్ చైర్మన్ బాణయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి,

కాల్వశ్రీరాంపూర్: వివిధ వేషధారణలో విద్యార్థులు

తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

కమాన్‌పూర్, జనవరి 11 : తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సైకిల్ యాత్ర చేపట్టామని కుడిది శ్రీనివాస్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి దేవస్థానానికి శనివారం చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్ర భుత్వం ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తున్నదన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు సరైన గౌరవం కూడా ఇవ్వడం లేదన్నారు. జనవరి 4న కరీంనగర్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇక్కడ నుంచి కాళేశ్వరం దేవస్థానం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. అనంతరం ఉద్యమకారులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు నూనె రాజేశం, కళాధర్ రెడ్డి, మట్ట రాజయ్య, దాసరి రామస్వామి, ప్రతాప్‌రెడ్డి, నర్సింగం, రాజేశం, భూపెల్లి మల్లేశ్, ప్రకాశ్, చంద్రమౌళి, రవివర్మ తదితరులున్నారు.

నియామకం

జ్యోతినగర్ (రామగుండం), జనవరి 11: రామగుండం ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శిగా క్రాంతికుమార్ నియామకమయ్యారు. శనివారం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్ ఆదేశాలతో క్రాంతికుమార్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

విశ్రాంతి భవనం కోసం వినతి

రామగిరి, జనవరి 11 : సింగరేణి ఆర్జీ-3 ఓపెన్‌కాస్టు-2 ప్రాజెక్టులో విశ్రాంతి భవనం నిర్మించాలని అధికారులకు కార్మికులు వినతి పత్రం అందజేశారు. ప్రాజెక్టు ఆవరణలో విశ్రాంతి భవనం సరిగాలేక ఆపరేటర్లు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గని ప్రాజెక్టు అధికారి వెంకటరమణ, మేనేజర్ రామారావు, సంక్షేమాధికారి మురళికి వినతి పత్రాలు అందించారు.

డ్యూటీ వేళలు మార్చద్దు

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 11 : సింగరేణిలో డ్యూటీ సమయాల మార్పులు చేయవద్దని ఆర్జీ-2, ఓసీపీ-3 కార్మికులు విన్నవించారు. బ్రేక్ సమయం లేకుండా మార్పు చేస్తే కార్మికుల సేఫ్టీకి విఘాతం కలిగి రోడ్డు ప్రమాదాలు, భారీ యంత్రాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డ్యూటీ వేళలను యథావిధిగా కొనసాగించాలని ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-3 కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

కమాన్‌పూర్, జనవరి 11 : మండలంలోని గుండారానికి చెందిన కందుల ఓదెలుకు ఎల్వోసీ చెక్కు మంజూరైంది. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్న ఓదెలు దరఖాస్తు చేసుకోగా, మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రూ.3 లక్షల ఎల్వోసీ మంజూరు చేయగా, మంత్రి సహాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు.

కార్మికులకు దుప్పట్లు పంపిణీ

రామగిరి, జనవరి 11 : సెంటినరీకాలనీలో వలస కార్మికులకు కార్మిక నాయకుడు చిలువేరు స్వామి సొంత డబ్బులతో దుప్పట్లు పంపిణీ చేశారు. వలస కార్మికులు చిన్న చిన్న కుటీరాలు వేసుకొని చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారని ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇక్కడ మామిడి కుమార్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

అంతర్గాం, జనవరి 11 : మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. సుమారు రూ.18.18 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఇక్కడ తహసీల్దార్ రవీందర్, ఎస్‌ఐ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తిరుపతి, నాయకులు హనుమాన్ రెడ్డి తదితరులున్నారు. అలాగే, అంతర్గాం మండలానికి నూతనంగా కేటాయించిన 108 అంబులెన్సును శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రారంభించారు. ఇక్కడ జిల్లా, మండల వైద్యాధికారులు, కాంగ్రెస్ నాయకులున్నారు.

దివ్యాంగులకు బాసట

గోదావరిఖని, జనవరి 11: దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు, మరికొందరికి చెవిటి మిషన్లను పంపిణీ చేశారు. ఇక్కడ మున్సిపల్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, డీడబ్ల్యూ వేణుగోపాల్‌రావు, రామగుండం సీడీపీవో అలేఖ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, డీసీ పోషణ్ అభియాన్, అనిల్‌కుమార్, డీసీపీఓ కమలాకర్, సీపీ స్వప్న ఉన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

పెద్దపల్లి: వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాల వేస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి

పెద్దపల్లి, జనవరి11: పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివా రం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబన్న సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారు లు, కలెక్టరేట్ సిబ్బంది, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతినగర్(రామగుండం), జనవ రి 11: వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు చెట్టి రాజశేఖర్ ఆధ్వర్యం లో రామగుండంలోని అంబేద్కర్ చౌ క్‌లో వడ్డె ఓబన్న చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు కనకలక్ష్మి, ఎస్సీ రిజర్వేష న్ పరిరక్షణ సమితి కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్, సంఘం నాయకులు కొమ్మరాజుల శ్రీనివాస్, సతీశ్, సంపంగి మహేశ్, శేఖర్, రాజ్‌కుమార్, గోగుల సమ్మయ్య, చెట్టి మ హేశ్, అలకుంట మహేశ్ ఉన్నారు.

దేశానికి దిక్సూచిలా రామగుండం వెలుగులు

- 'మీడియా ఇంటరాక్షన్'లో ఎన్టీపీసీ సీజీఎం చందన్‌కుమార్ సమంత

మాట్లాడుతున్న ఎన్టీపీసీ సీజీఎం చందన్‌కుమార్ సమంత

జ్యోతినగర్, జనవరి 11: దక్షిణ భారతదేశానికి వెలుగులు అందిస్తున్న రామగుండం ఎన్టీపీసీ దేశానికి దిక్సూచిలా మారిందని రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు చీఫ్ జనరల్ మేనేజర్ చందన్‌కుమార్ సమంత అన్నారు. శనివారం ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించిన మీడియా ఇంటరాక్షన్ కార్యక్రమంలో ఎన్టీపీసీ సీజీఎం విలేకర్లతో మాట్లాడారు. రామగుండంలో విద్యుదుత్పత్తి ప్రారంభించి 40 ఏళ్లు పూర్తిచేసుకున్నా, ఎన్టీపీసీ ప్రాజెక్టు థర్మల్ విద్యుత్‌తోపాటు సోలార్, ఫ్లోటింగ్ సోలార్‌తో విద్యుదుత్పత్తిలో అనేక రికార్డులను తిరగ రాసిందన్నారు. రామగుండం ఎన్టీపీసీ 2024 వరకు దాదాపు 11 బిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగిందన్నారు. కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ జీఎంలు ఏఆర్ డాష్, మెయింటెన్సీ జీఎం సంపత్, సీఅండ్‌టీ జీఎం సంతోశ్ తివారీ, ఆపరేషన్ జీఎం కేసీ సింఘారాయ్, హెచ్‌వోహెచ్ బిజోయ్‌కుమార్ సిక్దర్, టీఎస్ ఏజీఎం డీఎస్ రావత్, తదితరులు ఉన్నారు.

క్రీడలతో దీర్ఘకాలిక రుగ్మతలకు దూరం

- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 11 : క్రీడల వల్ల దీర్ఘకాలిక రుగ్మతలకు దూరంగా ఉంటారని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. శనివారం సీఈఆర్ క్లబ్‌లో డబ్ల్యూ పీఎస్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ క్రీడా వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తితోపాటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు మౌలిక వసతుల కల్పనలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి అనిల్‌కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు సుంకర మధుసూదన్, గుర్తింపు సంఘం కార్యదర్శి జీగురు రవీందర్, క్రీడల కార్యదర్శి వేణుగోపాల్, సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పతంగి ఎగిరేస్తూ భవనం

పైనుంచి పడ్డ బాలుడు

- తలకు తీవ్రగాయాలు
- ధర్మారంలో ఘటన

గాయపడిన బాలుడు విష్ణు

ధర్మారం, జనవరి 11: మండల కేం ద్రంలో బాలుడు కోనేటి విష్ణు (10) శనివారం పతంగిని ఎగిరేస్తూ భవనం పైనుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ఈఘటన స్థానిక బీసీ కాలనీలో ఉండే విష్ణు ఓ భవనంపైకి ఎక్కి పతంగిని ఎగిరేస్తున్నాడు. భవనం పైన గోడ లేకపోవడంతో ప్రమాదవశాత్తు కిందపడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు.

మల్లన్న ఆలయానికి మాజీ ఎంపీపీ రూ.2లక్షల విరాళం

మల్లన్న గుడి కమిటీ సభ్యులకు నగదు డబ్బులు అందజేస్తున్న శ్రీనివాసరావు

ధర్మారం, జనవరి 11: మండల కేంద్రంలోని మల్లన్న గుట్టపై ఉన్న పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయాభివృద్ధికి జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నేత పొనుగోటి శ్రీనివాస రావు రూ.2 లక్షల విరాళం అందజేశారు. శనివారం ఆయన గుట్టపై ఉన్న ఆలయాన్ని సందర్శించి, ఆలయ కమిటీ కోశాధికారి ద్యాగేటి శంకరయ్య, యాదవ సంఘ నాయకులకు నగదును అందించారు. కార్యక్రమంలో యాదవ సొసైటీ ఫోరం మండలాధ్యక్షుడు జంగ మహేందర్, యాదవ సంఘం అధ్యక్షుడు తుమ్మల కొమురయ్య, నాయకులు తుమ్మల రాజేశం, సులిగె శేఖర్, ద్యాగేటి ఉదయ్, అరుకుటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, జనవరి11: కాల్వశ్రీరాంపూర్ బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్ తల్లి నూనేటి ఐలమ్మ స్వగ్రామమైన పెగడపల్లిలో శనివారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఇక్కడ టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేశ్, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల లాధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, దాసరి ఉష, పోతుగంటి రాజు, కూకట్ల నవీన్, బీఆర్‌ఎస్ యూత్ సభ్యులు, నాయకులున్నారు.

రేపటి నుంచి కోరుకంటి ప్రీమియర్ లీగ్ టోర్నీ

కోల్‌సిటీ, జనవరి 11 : రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సారథ్యంలో గోదావరిఖని జవహర్‌నగర్‌లో గల జే ఎల్‌ఎన్ స్టేడియంలో సోమవారం నుంచి కోరుకంటి ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) రామగుండం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం అవుతుందని పోటీల ఆర్గనైజర్ జితేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం డ్రా తీయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేత జట్టుకు రూ.20 వేల నగదు బహుమతి, రన్నర్‌కు రూ.10వేలు, సెమీ ఫైనల్ జట్లకు రూ.5వేల చొప్పున నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన టీంలు తమ జట్టులోని సభ్యుల వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇన్నింగ్‌కు ఆరు ఓవర్లు నిర్ధారించినట్లు తెలిపారు. వివరాలకు 9642101010 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

యువ ఉద్యోగుల చేతుల్లోనే సింగరేణి భవిష్యత్

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 11: యువ ఉద్యోగుల చేతిలోనే సింగరేణి భవిష్యత్ ఆధారపడి ఉందని ఆర్జీ-2 జీఎం బీ వెంకటయ్య అన్నారు. ఎక్స్‌టర్నల్ మేనేజ్‌మెంట్ ట్రైనీ మైనింగ్, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు నిమ్‌లో నిర్వహించిన ఇండక్షన్ శిక్షణ తరగతుల ముగింపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుంటూ సంస్థ అభ్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. శిక్షణలో ఉన్న 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రో జియాలజీ ట్రైనీలకు రెండు వారాలపాటు అధునాతన యంత్రాలు, పని విధానాలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోలూ జీఎం రాముడు, డీజీఎం నిమ్ హుస్సేన్, డీజీఎంలు విజయ్ కుమార్, మురళీకృష్ణ, అనిల్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ మురళీకృష్ణ తదితరులున్నారు.

ఉపాధ్యాయురాలి ఔదార్యం

కోల్‌సిటీ, జనవరి 11 : గోదావరిఖని తిలక్‌నగర్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శాంతి లత ఔదార్యం చాటుకుంది. శనివారం శాంతిలత-కిరణ్‌కుమార్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అనారోగ్యంతో బాధపడుతున్న దొనుగు రవీందర్-సృజన దంపతుల కుమారుడు హర్షవర్ధన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం రూ.2500 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురభి శ్రీధర్, వేముల రమేశ్, దేవి లక్ష్మీనర్సయ్య, ముల్కల ప్రసాద్, తాళ్ల సంపత్, దత్తాద్రి, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

బలమైన విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

రామగిరి, జనవరి 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ బలమైన విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న పిలుపునిచ్చారు. ఈనెల 18న కొత్తగూడెం లో జరగనున్న విలీన సభకు సంబంధించి శనివారం సెంటినరీకాలనీలోని యూనియన్ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానాకి తీరని ద్రో హం తలపెడుతున్నాయని, ఈ విధానాలను ఎండగట్టేందుకు ఐఎఫ్‌టీయూ రాజీలేని పోరాటాలకు సిద్ధం అవుతుందని పేర్కొన్నా రు. విలీన సభకు అన్ని వర్గాల కార్మికులు తరలివచ్చి విజయవం తం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, మొండయ్య, రాజనర్సు, సంపత్, పులిపాక రమేశ్, రాజేందర్, సురేశ్, సంపత్, రమేశ్,సుధాకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

కుమ్మరికుంటకు బస్సును రోజూ నడపాలి

పెద్దపల్లిటౌన్, జనవరి 11: పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి ధర్మారం మండలానికి పెద్దపల్లి టూ కుమ్మరికుంటకు వేసిన గోదావరిఖని ఆర్టీసీ డిపో బస్సును రోజు నడిపించాలని సామాజిక కార్యకర్త బత్తిని అనిల్‌కుమార్ డిపో మేనేజర్‌ను కోరారు. స్కూల్‌కు సెలవు రోజుల్లో బస్సు లేకపోవడంతో కటికనపల్లి, చామనపల్లి, కీచులాటపల్లి, వెంకట్రావు పల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్తారం, జనవరి 11: మండలంలోని ఓడేడుకు చెందిన పొలం లచ్చమ్మ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కిషన్ రెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 25 కేజీల బియ్యంతోపాటు రెండు వేల రూపాయలు సాయమందించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు నరెడ్ల రమేశ్, ఎండీ రహీముద్దీన్, బెల్లంకొండ సుమన్ పాల్గొన్నారు.

సవరించిన వేతనాలు చెల్లించాలి

గోదావరిఖని, జనవరి 11: సింగరేణిలో సులభ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు సవరించిన వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ1అధ్యక్షుడు ఎంఏ గౌస్ పేర్కొన్నారు. గత అక్టోబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రోజుకు రూ.631 చొప్పున చెల్లించాలన్నారు. సంబంధిత కాంట్రాక్ట్ సవరించిన వేతనాలు చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు.

నారాయణ హోటల్ నిర్వాహకుడు మృతి

- ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన పెద్ది రవి



పెద్ది రవి (ఫైల్)

ధర్మారం, జనవరి 11 : మండల కేంద్రంలో పెద్ది నారాయణ పేరుతో హోటల్ నిర్వహించిన పెద్ది రవి మరణంతో మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ధర్మారం మం డల కేంద్రంలో జగిత్యాల జిల్లా ఎండపల్లికి చెందిన పెద్ది నారాయణ మొట్టమొదటిసారి హోటల్ స్థాపించాడు. భోజన ప్రియులు ప్రత్యేకంగా హోటల్‌కు వచ్చి భోజనం చేసి సంతృప్తికరంగా ఉండేదని చెప్పేవారు. తండ్రి పెద్ది నారాయణ వారసత్వాన్ని కొనసాగింపుగా తండ్రి పేరిట అతని పెద్ద కొడుకు రవి హోటల్‌ను నడిపిస్తూ వచ్చాడు. కొంత కాలం హోటల్‌ను రవి నిర్వహించడం లేదు. కాగా ఈ క్రమంలో స్నేహితుడు తిరుపతితో కలిసి శుక్రవారం ఎండపల్లి శివారులో బైక్‌ను ఓ ప్రైవేట్ బస్సు ఢీకొట్టడంతో రవి, తిరుపతి గాయపడ్డాడు. వారిలో తీవ్ర గాయాపాలైన రవి కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణిండు. ఈ వార్తతో మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికులు ఆయన మరణంపై సోషల్ మీడియాలో సంతాపం తెలిపారు.